

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 8 జులై 2025 పేజీలు 8


## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవాళ్ళు ఒక లక్ష 12 వేల క్యూసెక్కుల నీటి వరద ప్రవాహం

### - శ్రీశైలం డ్యామ్ కి 12 గేట్లు తెరిచి అంతే మొత్తంలో నీటి విడుదల



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం రోజురోజుకు పెరుగుతూ వస్తుంది ఆల్మట్టి డ్యాం నుంచి పది గేట్లు తెరిచి నీటిని విడుదల చేస్తున్నారు ప్రాజెక్టులోకి వరద పెరిగే సూచనలు ఉన్నాయని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 7,316 టీఎంసీలు ఉన్నది. ఎగువ నుంచి 1,12,000 క్యూసెక్కుల నీటి వరద రావడంతో అంతే మొత్తంలో దిగువకు స్పిల్ వే 12 గేట్ల ద్వారా 79,200 క్యూసెక్కుల నీటిని, విద్యుత్ ఉత్పత్తి కోసం 29,159 క్యూసెక్కుల నీటిని, ఆవిరి రూపంలో 43 క్యూసెక్కుల నీటిని, బీమా లెఫ్ట్ ద్వారా 1300 క్యూసెక్కుల నీరు, కోయిల్ సాగర్ లెఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల ద్వారా 550 క్యూసెక్కుల నీటిని కుడి కాల్వ ద్వారా 290 క్యూసెక్కుల నీటిని, ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,10,852 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదు లకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మంది రంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీల ను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్ లు మండలం లో మధ్యన భోజనం తనకి చేయాలని సూచించారు. మండలం లో రివ్యూ నిర్వ హించలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనులకు సొంత ఇంటి కల నెరవేర్చిన

# ఇందిరమ్మ పథకం

- గిరిజన చెంచులకు ఇండ్ల పట్టాలను అందజేసిన మంత్రి పొంగులేటి.
- అర్హులైన వారందరికీ ఇంద్రమ్మ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం.
- మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** గిరిజన చెంచులకు సొంతింటి కల నెరవేరేందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెంచు గిరిజనులకు అదనంగా 25 వేల మంజూరు చేయడం జరిగిందని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు మంజూరైన ఇండ్ల లబ్ధిదారులకు సమాచార సంబంధాల శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి పట్టాలను అందజేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా 536 చెంచు కుటుంబాలకు ఇండ్లు, రాష్ట్రవ్యాప్తంగా చెంచు గిరిజనులకు అదనంగా 27,వేల ఇందిరమ్మ ఇండ్లు,
చెంచు గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ,ఇందిరమ్మ పథకం తో గిరిజన పేదలకు సొంత గృహ కల,గిరిజనుల ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ పథకం,ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు భద్రతా భావం,ఇందిరమ్మ ఇండ్లతో ఆడబిడ్డల చిరకాల కోరిక 42 అని,అర్హులందరికీ ఇండ్లు ఇవ్వడం మా లక్ష్యం అని వ్యవసాయాన్ని పండగ గా మార్చిందనితెలంగాణకు వచ్చే జలాల్లో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకొనేది లేదు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆదివాసి గిరిజన పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు పేర్కొన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటనియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, లతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అచ్చంపేట, కొల్లాపూర్, నియోజకవర్గాల పరిధిలోని అమ్రాబాద్ మండలం, మననూరు, మాచారం, అచ్చంపేట మండలం అక్కారం, చందాపూర్, పులి తీగల బండ, అయినోలు, చౌటపల్లి, గుంపనపల్లి, లింగాల మండలం లింగాల, అప్పయ్యపల్లి, ఎర్ర పెంట, పద్మన్ పల్లి, వడ్డీ రాయవరం, దారారం, సురాపూర్, బల్మూరు మండలం, బిల్లా కాల్, ఆంబగిరి,

మిగతా 2లో

## వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశం ఆర్థికంగా బలపడుతుంది





**ధరూర్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడి కాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మ తల్లి కి పూజలు నిర్వహించి నీటి విడుదల చేయడం జరిగినది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ర్యాలంపాడు రిజర్వాయర్ పంప్ హౌస్ను ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని విడుదల చేశారు. రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంటూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, చేయడం వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు విధంగా వరి కొనుగోలు కేంద్రాలను చేయడం జరిగినది. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధం కావడం జరుగుతుంది కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు గాని ఈ సంవత్సరం నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, శ్రీరాములు, రాముడు, విజయ్ రెడ్డి, సంగాల నర్సింహులు, తిమ్మప్ప, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు బాగు కోసం సమయం వృధా చేయకండి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భవిష్యత్తు బాగు కోసం ఎవరూ సమయం వృధా చేయకండి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయినా వెంటనే మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పం తీసుకున్నానని అన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎందరో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్ లలో ఉన్నత స్థానంలో నిలిచారని, మీరు కూడా వారి అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. ఇప్పటికే టెట్ డిఎస్సీ పరీక్ష కోసం ఉచిత కోచింగ్ ఇచ్చామని, వారందరూ మంచి ఫలితాలు సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు రాలేదని, ఇప్పుడు మనం ఉద్యోగాలు ఇస్తుంటే కోర్టులో కేసులు వేస్తున్నారని, గ్రూప్ వన్ కూడా వారు చేసిన నిర్వాకం కారణంగా కోర్టులో పెండింగ్ లో ఉందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామని, కానీ గత ప్రభుత్వం అలసత్వం వల్ల ఏ ఒక్క ఆశయం నెరవేరలేదని వాపోయారు. చదువు మనలను నిలబెట్టి, మంచి జీవితాన్ని ఇస్తుందన్నారు. ఎప్పటికీ చదువుకు ఎక్స్పైరీ ఉండదనీ అన్నారు. నోటిఫికేషన్లు వచ్చేంతవరకు వేచి చూడకుండా ముందుగానే పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, ఇది పోటీ ప్రపంచం అనే విషయాన్ని ఎవరూ మరచిపోరాదని, ఒక్క ఉద్యోగానికి వేల సంఖ్యలో పోటీదారులు ఉంటారని వారందరిని అధిగమించి మీరు ఉద్యోగం సాధించాలన్నారు. సీరియస్ నెస్ తో చదివితేనే ఫలితం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. తెలిపారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే జీవితంలో స్థిరపడ్డట్లు కాదని , త్వరలో రెవెన్యూ , పోలీసు శాఖలో ఉద్యోగాలు భారీగా వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ శాఖల్లో ఎక్కడ ఖాళీలు ఉన్నా , నోటిఫికేషన్ల ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటు సెక్టార్ లో సైతం ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలి అని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో కోచింగ్ పొందిన మీరందరూ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాని యాదవ్, సిజె బెనహార్, మాజీ కౌన్సిలర్ అంజద్ పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి ఎస్పి యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాధితులకు సత్వర న్యాయం అందించా లనీనారాయణపేట ఎస్పి. యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవా రం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారు లతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యా దులపై తక్షణ చర్యలు తీసు కొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యా దగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యా దులపై క్షేత్ర స్థాయిలో పరిశీ లించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగు తోందని ఎస్పి తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురా వద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యా దుకు సంబంధించిన విష యాలు తెలపాలని ఎస్పి తెలిపారు. ప్రజలు అత్యవ సర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు జరిగే సార్వత్రిక సమ్మెను. విజయవంతం చేయండి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కార్మికుల గొంతు నొక్కి కుట్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ మహబూబ్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి ప్రమాద భీమా మరియు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేటు ఓలా ఉబర్ రాపిడో మొదలగు ప్రవేటు యాప్ లను నియంత్రించి కేరళ ప్రభుత్వం సవారి రైడర్ యాప్ తరహాలో దేశవ్యాప్తంగా ప్రభుత్వం వ్యాపు రూపొందించి అమలు చేయాలని, ప్రవేటు యాప్ ల ద్వారా దోపిడీని అరికట్టాలని 2019 మోటార్ వెహికల్స్ రవాణా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, 29 లేబర్ కోర్టులను పునరుద్ధించాలని, నాలుగులేబర్ కోడలు రద్దు చేయాలి క్యాబ్ ఆటో, ట్రాలీ, లారీ, డీసీఎం,,బస్సు, మొదలగు రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి పలు అంశాల పైన 9న సార్వత్రిక సమ్మెను అచ్చంపేట లో వివిధ సంఘాలు చేపట్టే ఈ నిరసన కార్యక్రమాన్ని అచ్చంపేట ఐఎన్టీయూసీ పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమంలో భాగస్వాములమై కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా ఈ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జులై 9న జాతీయ ఉద్యోగ కార్మికుల సమ్మెను విజయవంతం చేద్దాం



**మాగనూరు మేజర్ న్యూస్ :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను రక్షించాలని కోరుతూ జులై 9 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరగనున్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు అన్నారు. సోమవారం రోజు ఎంఈఓ మురళీధర్ రెడ్డి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెలో మాగనూరు మండలం మధ్యాహ్న భోజన కార్మికులు క్షేత్రస్థాయికులు పాల్గొంటున్నారని తెలిపారు. కార్మికులకు నష్టం కలిగించే విధానాలను పాలకులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ప్రమీల సంతోషి గౌసియా నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభుత్వ ఆసుపత్రినీ సందర్శించిన భీష్మ రాజ్ ఫౌండేషన్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని భీష్మ రాజ్ ఫౌండేషన్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి సోమవారంప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ నీ వారి కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులతో కలిశారు అనంతరం పట్టణ కేంద్రంలో ఆసుపత్రి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పట్టనకేంద్రంలోనే అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అయన వైద్యాధికారుల కు కోరడం జరిగింది అదేవిధంగా ఇక్కడున్న ఆసుపత్రుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు కార్యక్రమంలో పౌండే షాన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు సొంత ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ పథకం

(మొదటిపేజీ తరువాయి)

చెంచుగూడెం, బల్మూర్, పదర మండలం పెట్రాల్ చేను, చిట్లం కుంట, వంకేశ్వరం, మద్దిమడుగు, పల్లెర్రీట్ పెంట, కొల్లాపూర్ నియోజక వర్గంలోని నార్లాపూరు, అమరగిరి,మొలచింతలపల్లి, పెద్దకొత్తపల్లి యాపట్ల దేది నోనిపల్లి, మారేడుమాన్ దీన్నే, మరికల్ గ్రామాల్లో నివసించే 536 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని మంత్రి అన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) లో పరిధిలోని 21 నియోజకవర్గాలలో విడతలవారీగా 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతాయని, నేరుగా లబ్ధిదారుల ఖాతాలో విడుదల చేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో నిర్మించే ఈ ఇండ్లు సామాన్య ప్రజల ఆర్థిక భద్రతకు, గౌరవప్రదమైన జీవనానికి బలం అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిర్మాణ సంబంధిత సదుపాయాలు, మరియు మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందిస్తోందని తెలిపారు. ఈ పథకం వల్ల పేదవారిలో భద్రతా భావం పెరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిజంగా సామాజిక న్యాయం సాధించే దిశగా ఒక గొప్ప ముందడుగు ని తెలిపారు. ఇది ఇందిరమ్మ ప్రభుత్వమని, ఇండ్లు కట్టుకోవాలనే ఆడబిడ్డల చిరకాల కోరికని ఇందిరమ్మ ఇండ్ల రూపం లో ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలు అందజేయం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విడతలో ఇండ్లు రాలేదని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడవద్దు. రాబోయే రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాము. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇస్తున్నాము. ప్రతి లబ్ది దారునికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం కేవలం ప్రకటనలకి పరిమితమైందని, పేద వానికి ఎటువంటి లబ్ది చేకూరలేదని అన్నారు, ప్రజానీకం ని మోసం చేసిందన్నారు. ప్రతి ఏడాది కి ఒక్కో నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అదనంగా మరో 1500 ఇండ్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు విడతల్లో డబ్బు నేరుగా లబ్ధిదారులకు అందజేస్తామని,



మొదటిగా బేస్మెంట్ స్థాయిలో లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ స్థాయికి మరో లక్ష రూపాయలు, స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షల రూపాయలు, గృహప్రవేశం నాటికి లక్ష రూపాయల చొప్పున మొత్తం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాలోని ప్రతి సోమవారం జమ చేస్తామని, మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..... ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ పాలనలో తెలంగాణలోని నిరుపేద కుటుంబాలకు నేడు సొంత ఇంటి కల నెరవేరిందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వంపై ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించిందని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో పదేళ్ల కాలం వెళ్లదీసిందన్నారు. అధికారంలో ఉన్న 10 ఏండ్లలో రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపారని తెలిపారు. నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి... చెంచులకు ఒక్క ఇళ్లైనా కట్టించి ఇచ్చాడా అని ప్రశ్నించారు. కృష్ణా నది నీళ్లను బీడు భూములకు మళ్లిస్తానని చెప్పి.. పదేండ్లలో గత పాలకులు సాగునీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ఈ ఏడాదిన్నర పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. స్వల్ప కాలంలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, పేదలకు సన్నబియ్యం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు రూ. 500 బోనస్, ఇలా అనేక పథకాలను అమలు చేస్తూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని వివరించారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని, 10 ఏండ్లు అధికారంలో ఉండేది ఈ ప్రభుత్వమేనని కుండబద్దలు కొట్టారు. చెంచులు తమ పిల్లలను బడికి పంపించి, విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. విద్యతోనే భవిష్యత్ కు భరోసా అని అన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపడతామని, ఇప్పటికే జిల్లాలో 11,622 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో జీవించే చెంచులకు 890 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేడు మంత్రి చేతుల మీదుగా 536 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...... నల్లమల్ల అటవీ ప్రాంతంలోని చెంచు పెంటల్లో జీవిస్తున్న చెంచు ప్రజల కలలను సాకారం చేస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం నల్లమల్ల ముద్దుబిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలు సొంత గూడు కట్టుకునేలా కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఎంతో కాలం నుండి ఇల్లు లేక పూరి గుడిసెల్లో జీవిస్తూ ఎండకు, వానకు, చలికి ఇబ్బందులు మాకంటూ ఒక సొంత ఇల్లు ఉంటుందని ఆశతో ఎదురు చూస్తూ ఉన్న ప్రజల కోరికను నెరవేర్చిల ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో రెవెన్యూకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకొచ్చారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ..... పేద ప్రజల కోసం వివిధ పథకాలని ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. రైతు రుణమాఫీ, ఉచిత బస్సు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తుందన్నారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, అత్యధిక సంఖ్యలో చెంచు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి జాతర



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో ఉన్న శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి.సందర్భంగా సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి,బిజెపి నాయకులు అపిరెడ్డిపల్లి రాము,దత్తు, ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వ రస్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరారు. శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వా హకులు తన దృష్టికి తీసుకప చ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పా టు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనా యుడు, వై.సంతోష్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, నందుకుమార్, నాగురావు, కృష్ణ యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యాస పూర్ణిమ రోజు స్నేహ మిత్ర మండలి రక్తదానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో వ్యాస పూర్ణిమ సందర్భంగా ఈ నెల 10న స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మిత్రమండలి అధ్యక్షుడు డాక్టర్ డి.మదన్ మోహన్ రెడ్డి ఒకప్రకటనలో తెలిపారు.రక్తదాన శిబిరం లో అందరూ భాగస్వామ్యులు కావాలని రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని కోరారు.అలాగే ఇప్పటి వరకు 25 సార్లు రక్త దానం చేసిన వాటిని సన్మానిస్తున్నట్లు తెలిపారు 25 సార్లు రక్త దానం చేసిన వారు స్నేహ మిత్ర మండలి నీ సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని మా సన్మానం పొందాలని కోరారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ గారు స్పందించి తక్షణమే ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ కార్మికులకు ఒక నెల వేతనం విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు గత విద్యాసంవత్సరానికి సంబంధించి ఒక నెల వేతనం పెండింగ్లో ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు వచ్చినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారుల అలసత్వం వల్ల ఒక నెల వేతనం ఇంకా కార్మికులకు అందజేయలేదని అన్నారు. వాస్తవానికి గత విద్యా సంవత్సరంలో 9 నెలల వేతనాలు రావాల్సి ఉండగా, ప్రధానోపాధ్యాయులు పారిశుద్ధ కార్మికుల నియామకంలో ఆలస్యం చేయడం వల్ల, పనిచేసినప్పటికీ కార్మికులకు ఒక నెల వేతనాన్ని కోల్పోయారని అన్నారు. గత నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఒక నెల వేతనాన్ని విడుదల చేయాలని అనేక సందర్భాలలో అధికార యంత్రాంగానికి వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షుడు రఘు కార్మికులు మురళి రాధమ్మ వెంకటేష్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గ్రామాల్లో మొహర్రం పండుగ సందర్భంగా వారం రోజుల నుండి జరుగుతున్న మొహరం వేడుకలను గద్వాల,ధరూర్, గట్టు, మల్దకల్, కె.టి.దొడ్డి మండలాల్లోని ఆయా గ్రామాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సవారీ కార్యక్రమంలో భక్త జనసందోహం మధ్య ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తి శ్రద్దలతో కొనసాగింది. భక్తులు పీర్లకు పూల దండలు వేసి మొక్కుల్ని చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డప్పు దరువుల మధ్య పీర్ల మసీదుల వద్ద సవారీ కార్యక్రమం కొనసాగింది. వివిధ మసీదుల వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న పీర్లకు చివరి రోజు కావడంతో మహిళలు బొడ్డెమ్మలతో, యువకుల అలాయ్ బలాయ్ అడుగుల సందడితో పీర్ల ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సోమవారం రోజున సాయంత్రం ఊరేగింపుగా పీర్లు నిమ్మజనానికి బయలుదేరాయి.

# ఇరిగేషన్ ఎస్సీ రహ్మానుద్దీన్ ని కలిసిన గట్టు మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్ చిన్నోనిపల్లి గ్రామస్థులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** గట్టు మండల పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామ ఆర్ ఆర్ సెంటర్లో ఉన్న సమస్యల గురించి ఎస్ సికి వివరించడం జరిగినది. అందులో భాగంగా ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర చిన్న సమస్యలు వల్ల కరెంట్ పోయిన ఎల్ సి తీసుకొని సమస్యని పూర్తి చేసుకోవాల్సి వస్తుంది కావున గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు తలెత్తడం జరుగుతుంది దానికి సంబంధించిన ఆన్ ఆఫ్ మెటీరియల్ దాని బిల్లులు ఇవ్వాలని కోరారు అదేవిధంగా డ్రైనేజ్ లు మొత్తం మట్టితో పూడుకోవడం వల్ల గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా సీసీ రోడ్స్ మరియు స్కూల్ బిల్డింగ్ లేనందున విద్యార్థులు పక్కన నుండి దుమ్ము ధూళి పిల్లలకు రోగాలకు గురి అవుతున్నారు ఇలా ఇబ్బంది ఉండటం వల్ల పక్కన గ్రామాలకు 5 %ఎ% నడుచుకుంటూ వెళ్లి చదువుకుంటున్నారు. అందుకని ఇట్టి పనులను త్వర్తగతిన పూర్తి చేయాలని మాజీ ఎంపీపీని గ్రామస్థులు కోరారు. ఎస్.సి. వెంటనే స్పందించి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిన్నోనిపల్లి గ్రామస్థులు ఉప్పరి శ్రీనివాసులు, ఈ.పెద్ద వెంకటన్న గౌడ్, ఉప్పరి వెంకటేష్,కే. తిమ్మారెడ్డి, ఈ. రామచంద్ర గౌడ్, ఈ.జయరామ్ గౌడ్, కుర్వ నరసింహులు,బోయ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో కన్నుల పండుగగా మొహరం వేడుకలు.



**శ్రీరంగాపురం మేజర్ న్యూస్:** శ్రీరంగాపురం మండల పరిధిలోని పలు గ్రామాలలో పీర్ల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తాటిపాముల , నాగసానిపల్లి, వెంకటాపూర్ గ్రామంలో మొహర్రం వేడుకలను మసీదులలో పీర్లను మసీదుల నిర్వాహకులు నెలకొల్పారు. గత ఎనిమిది రోజులుగా పీర్ల మసీదులలో భక్తుల సందడి నెలకొన్నది. తాటిపాముల లో బారిమామ్ పీర్ల సవారీ ప్రత్యేకత భక్తుల మొక్కులు తీర్చుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులువచ్చి పోటెళ్లతోటి కందుర్లు , మాలిజలు చేసి మొక్కుబడి చెల్లించుకున్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని రాత్రివేళల యందు మసీదు ముందర తవ్విన అలాయ్యి (గుండం) దగ్గర యువకులు, పెద్దలు జానపద అలాయి పాటలతో కోలాటాలతో, బొడ్డెమ్మలతో ఆటపాటలతో ఆడుతూ వేడుకలలో పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితాలు- భావితరాలకు బంగారు బాటలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం రోజు వనపర్తి జిల్లా కేంద్ర సమీపంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు మరియు ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో హాస్పిటల్ లోని మూడు వార్డుల్లో మరియు పిల్లల వార్డులో ప్రస్తుతి అయినా స్త్రీలకు ఆపిల్స్ మరియు ఆరెంజెస్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ సమాజంలో ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలతో పాటు బడుగు బలహీన,మైనార్టీ వర్గాలకు" ఆరోగ్యశ్రీ పథకం" సాధించుట ద్వారా ఆరోగ్య భద్రత కల్పించారని కొనియాడారు, రానున్న రోజుల్లో కూడా పేదల సంక్షేమమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ చేస్తారని ఆకాంక్షించారు. పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టరు బి. బంగారయ్య, కేశపాగ కేశవులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, సిరీన్ కుమార్ ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా సన్మానించిన



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆరోగ్యశ్రీ కి మార్గదర్శి, వికలాంగుల పెన్షన్కు సూత్రధారి ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, తీన్మార్ మల్లన్న జిల్లా ఈ అధ్యక్షుడు విజయ్, సోమవారం రోజు ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనతో ఉన్న సంబంధాల కారణంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుదానికి సికింద్రాబాద్ పార్శిగుట్ట లోని ఎమ్మార్పీఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు శు భాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ . ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ వనపర్తి లోని అఖిలపక్ష ఐక్యవేదికకు సంఘీభావం తెలిపారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నా దగ్గరకు రండి అని ఆప్యాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చరణ్, కృష్ణయ్య, రాము, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### బీసీ, ఎస్సీ, ఎస్టి -జెఏసి రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేత



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం రోజు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మరియు ఐక్య కార్యాచరణ-జెఏసి వేదిక సంయుక్తంగా పాల్గొని జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ ఉన్న వివిధ మండలాల పలు రోడ్డు సమస్యలపై సవివరంగా అదనపు కలెక్టర్కు తెలియజేస్తూ పలు గ్రామాలకు రోడ్డు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ముఖ్యంగా రేవల్లి మండలాల్లోని తలుపునూరు నుండి రేవల్లి నుండి నాగపూర్,కొంకలపల్లి, ఏదుల మండలంలోని మాచుపల్లి, తూర్కెదీన్నె గ్రామం నుండి ఏదుల మండల కేంద్రానికి వెళ్లే రహదారి,అలాగే తీగలపల్లి మైసమ్మ రోడ్డు అధ్వానంగా ఉందని గుర్తు చేశారు, మరియు గోపాల్ పేట మండలంలోని తాడిపత్రి నుండి చెన్నూరు, ఏదుట్ల నుండి చాకలిపల్లి రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని పేర్కొన్నారు, పానగల్ మండలంలోని రేమోద్దుల నుంచి గోప్లాపూర్ పానగల్లు వెళ్లే రోడ్డు మరియు మండల కేంద్రం నుంచి కదిరేపాడు రోడ్డు, పెద్దమందడి నుండి వనపర్తి వెళ్లే రోడ్డు గట్ల ఘనపూర్ నుండి పెద్దమందడి వచ్చే రోడ్డు,వనపర్తి టౌన్ నుంచి కడుకుంట్ల రోడ్డు,వనపర్తి నుంచి శ్రీనివాసపురం మీదుగా చందాపూర్-మాందాపూర్ గ్రామాల మీదుగా వెళ్లే రోడ్డు తీవ్రంగా దెబ్బ తిన్నవి ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని,వర్షాకాలం కావున వెంటనే త్వరతరిగా పనులు చేపట్టి పూర్తి చేయాలని, భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా రవాణా వ్యవస్థ తీవ్రమైన సమస్యలగా మరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్,కార్యదర్శి కావాలి కురుమన్న, మధు,బలరాం,వెంకటయ్య, నక్క రాములు యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు నాగరాజు ,ఈశ్వర్, శ్రీను ప్రసాద్, రాములు ,శాంతన్న ,కిరణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) సంపూర్ణ మద్దతుని ప్రకటిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని సహజ వనరులను ప్రజల ఆస్తులను పెట్టుబడుదారులకు,బడా కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పుతూ కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేస్తూ, సంపదని కేంద్రీకరిస్తున్న కేంద్ర బిజెపి వైఖరిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని తెలియజేశారు. విదేశీ సామ్రాజవాద శక్తులతో పోరాడి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను, స్వదేశీ పెట్టుబడిదారుల కోసం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి హక్కులను కాలరాస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. సమరశీల పోరాటాల ద్వారా త్యాగాల ద్వారా మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేసి కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు బలి చేస్తామంటే భారత కార్మిక వర్గం ఊరుకోదని హెచ్చరించారు. సంపదను సృష్టించే కార్మిక వర్గానికి ఆదాయాలు పెంచకుండా ఉపాధికి భద్రత ఇవ్వకుండా,నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ విద్య వైద్యాన్ని దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తులకు గత బడ్జెట్లో ఏడు లక్షల కోట్లను ఏ విధంగా మాఫీ చేశారని ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో కోతలు విధించి ప్రజలకు ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు.రైతుల ప్రతిఘటన పోరాటాల ద్వారా రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయబోమని ప్రకటించిన కేంద్రం, దొడ్డిదారిన రైతు వ్యతిరేక చట్టాలను తిరిగి అమల్లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ప్రజలు ఐక్యతతో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సిపిఎం శ్రేణులు సార్వత్రిక సమ్మెలో పాల్గొని కార్మిక వర్గ పోరాటాలకు మద్దతు నిలవాలని పిలుపునిచ్చారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అణగారిన వర్గాల సమస్యలపై ఎమ్మార్పీఎస్ పోరాటం.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** సమాజంలో అణగారిన వర్గాల సమస్యలపై ఎమ్మార్పియిస్ చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీం, తాలూక ఇంచార్జి సాంబశివరావు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాలకు మందకృష్ణ మాదిగ పోరాటం వల్లనే న్యాయం జరిగిందని అన్నారు.ఎమ్మార్పియిస్ మాదిగలతో పాటు అన్ని వికలాంగులు, వృద్ధులు, గుండె జబ్బు పిల్లలు, తెల్ల రేషన్ కార్డు బియ్యం కోసం పోరాటం చేసిందని అన్నారు. మాదిగ ఉద్యోగులు, సీనియర్ నాయకులు వెంకటయ్య, పద్మమ్మ, రాజు, శంకర్, మహేష్, చంద్రయ్య, వెంకటేష్, బాల్ రాజ్, కొండల్, రమేష్, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
8 జులై 2025

## కేజీబీవీ హాస్టల్ లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

### సూర్య కథనానికి స్పందించిన అధికారులు,హాస్టల్ సిబ్బంది



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రాలోని కేజీబీవీ హాస్టల్ యందు విద్యార్థులకు డాక్టర్ ప్రవంతి మరియు ఇతర హెల్త్ కేర్ సిబ్బందితో కూడిన బృందం విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి విద్యార్థులు స్వల్ప జ్వరం ,జలుబు ,దగ్గుతో బాధపడుతున్నట్లు దామరగిద్ద పి హెచ్ సి సి దృష్టికి రావడం వలన సోమవారం వారందరికీ కూడా మెడికల్ చెక్ అప్ చేయడం జరిగినది. మొత్తం 48 మంది విద్యార్థుల్లో పరీక్షలు చేయగా వారిలో కేవలం 11 మంది విద్యార్థులకు స్వల్ప స్థాయిలో జ్వరము మరియు జలుబు దగ్గును కనిపించాయి.వారికి తగు చికిత్స చేయడం జరిగింది.మిగతా వారందరూ కూడా ఆరోగ్యంగా ఉన్నారని,దీనితోపాటు విద్యార్థులందరికీ కూడా ఈ అంటువ్యాధుల పట్ల మంచి అవగాహన కలిగించి ,వారు ఈ యొక్క సీజనల్ వ్యాధులను ఎలా ఎదుర్కోవాలో తెలియజేయడం జరిగింది .అంతేగాక గత రెండు మూడు రోజుల నుండి ఎవరు కూడా ఈ హాస్టల్ యందు డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధుల బారిన పడలేదు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ప్రవంతి మరియు సి ఎచ్ ఓ నారాయణ ,హెల్త్ సూపర్వైజర్ ఫిమేల్, కృష్ణమ్మ ,మరియు కేజీబీవీ హాస్టల్ ప్రిన్సిపాల్ స్వాతి ,మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందించిన ప్రధానోపాధ్యాయుడు : లతీఫ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు లతీఫ్ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన సొంత డబ్బులతో షూ, టై, బెల్ట్, నోట్బుక్స్ ,పెన్, పెన్సిల్, ఎరేజర్ అందించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణారెడ్డి ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జ్యోతి మేడం,సిపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు చందు,పిఆర్టియు మండల అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ,విద్యార్థుల నమోదును పెంచడానికి ఇది మంచి కార్యక్రమమని ప్రధానోపాధ్యాయులు లతీఫ్ ని పలువురు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రానికి చెందిన పరశురాం అనే బాలుడు అనారోగ్యంతో మరణించాడం, అదే గ్రామానికి చెందిన కొమ్ము ముద్దమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భగవంతు రెడ్డి, వెంకన్న గౌడ్,గుముడాల చెన్నప్ప వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చి 5000 రూపాయల చొప్పున వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్లపల్లి మల్కయ్య,కొమ్ము అనిల్, హస్నాబాద్ వెంకటయ్య, చిట్లపల్లి సునీల్, చిట్లపల్లి కిష్టయ్య,బందెయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను గట్టు మండల అధ్యక్షుడు ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గంగమాన్ దొడ్డి గ్రామ సర్పంచ్ సంతోష్, జైరాజు, సురేష్, శాంతన్న, లక్ష్మన్న, జైరాజు, ఆనంద్, రవి, తేజ, జమన్నా, నర్సప్ప, నల్ల రాజు, యేసు, భూషరాజు, బోర్సు రాజు, మారెప్ప, తిమోజీ, సుమంత్, అశోక్, అభి, ప్రతాప్, ప్రవీణ్, దానియేల్, సుధాకర్, రాజు, ప్రసన్న, ఇసాక్, రాజేష్, విజయ్, అరుణ్, రాహుల్, పండు, నితిన్, సతీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ తో మాదిగలకు న్యాయం. - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగలకు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని ఏనుగొండ లో జరిగిన ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో యేండ్లు మాదిగ వర్గీకరణ కోసం పోరాటం చేసినా ఫలితం లేకపోయిందని, ఎంతో గొప్ప చదువులు చదివినా తమ వర్గానికి కాకుండా వేరే వర్గానికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు లభించాయని అందుకే ఎస్సీ వర్గీకరణ కావాలని డిమాండ్ చేశారని ఆయన గుర్తు చేశారు. గతం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా పది సంవత్సరాలు కాలయాపన చేశారని ఆరోపించారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా , ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సి రిజర్వేషన్ కోసం కమిటీ ఏర్పాటు చేసి ఎలాంటి న్యాయపరంగా సమస్యలు తలెత్తకుండా ఇబ్బందులు లేకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందని, అందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు, ప్రజా ప్రభుత్వం లోని అందరు ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణకు సహకరించామని ఆయన గుర్తు చేశారు.



అంతకుముందు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు , వృద్ధులకు , వితంతువులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మల్లెపోగు శ్రీనివాస్, రామస్వామి, కిరణ్ కుమార్, సిహెచ్ మంజుల, ఇమ్మడి పురుషోత్తం, వెంకటేష్ గౌడ్, శాంతి కుమార్ , యాంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు సమస్య లేకుండా చేయడమే లక్ష్యం.

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నియోజవర్గ ప్రజలందరికీ కంటిచూపు సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ గార్డెన్ లో మంగళవారం మూడవరోజు ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది, మూడవ రోజు దాదాపు 700 మందికిపైగా హాజరు కాగా అందులో 550 మందికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు, 350 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపించేశారు, 30 మంది కంటి శుక్లాల సర్జరీకి ఎంపికయ్యారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి మరియు పరిసర ప్రాంత ప్రజలందరు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో అందరికి అందుబాటులో,అనుగుణంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సుంకు రెడ్డి కోరారు, కంటి వైద్య



శిబిరాన్ని సందర్శించిన వాళ్ళందరికి కూడ కంటి శస్త్ర చికిత్స గురించి అవగాహన కల్పిస్తు,కంటి వైద్య శిభిరం అవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేల ప్రయత్నం చేస్తున్నామని సుంకిరెడ్డి పేర్కొన్నారు, కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక వారికి బుధవారం నుండి సర్జరీల ప్రక్రియ ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, యూసుఫ్ బాబా, మల్లయ్య, గణేష్, శ్రీపతి, శేఖర్, రవి, యాదయ్య, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# మిర్జాపురం ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం

### ఎంఈఓ రవీంద్రబాబు, ఉప్పర్ జిహెచ్ఎం డి. గౌరీ శంకర్

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల గ్రామస్తుల సహకారంతో పునః ప్రారంభం చేయడం జరిగింది. ఉప్పేరు కాంప్లెక్స్ లో ప్రాథమిక పాఠశాల మీర్జాపురం పాఠశాల దాదాపు 7 సంవత్సరాల క్రితం అనగా 2018 నుండి స్ట్రెంత్ లేదని మూసివేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మూతపడి ఉన్న ప్రతి పాఠశాలను తిరిగి తెరవాలని ఆదేశించగా ధరూర్ మండల విద్యాధికారి రవీంద్రబాబు ఉప్పేరు కాంప్లెక్స్ నోడల్ అధికారి డి.గౌరీశంకర్ నీల హళ్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గుడ్డం దొడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమసుందర్ గౌడ్ పాఠశాల పరిధిలోని 13 గురు విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయడం జరిగింది. ఈ విద్యార్థులు సమీప గ్రామమైన నీలహళ్లి పాఠశాలకు మరియు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లేవారు. గ్రామంలోని పాఠశాల తిరిగి తెచ్చుకోవడం ఆనందదాయకం అని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే



గ్రామస్తులు అందరూ సహకరించి గ్రామంలోని విద్యార్థులను పాఠశాలకు పంపి అన్ని విధాలుగా సహకరించగలరని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామ్ రెడ్డి ,నరసింహారెడ్డి, విద్యార్థుల పేరెంట్స్ ఆంజనేయులు, సుధాకర్, సి.ఆర్.పి అజంపాష గ్రామంలోని అంగన్వాడి ఉపాధ్యాయురాలు అరుణ సంపూర్ణ సహకారాన్ని అందించారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

### - ప్రజావాణికి 104 ఫిర్యాదులు

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో వివిధ అంశాలపై సూచనలు చేశారు. వర్షాకాలంలో వన మహోత్సవం కార్యక్రమం లో బాగంగా మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు నిర్ణయించిన లక్ష్యం మేరకు ఈ నెల 10వ తేది లోగా వంద శాతం గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్దేశించిన యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలి.



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. నేటి వరకు వివిధ శాఖలలో అర్జీలు అపరిష్కృతంగా ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కలెక్టర్ కి వినతి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కి సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం సమర్పించారు. వారు సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలం గుర్తించి ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు ముకుందరావు, వెంకట్రావు, వెంకటేష్ గౌడ్, నాగరాజు, కే వెంకటేష్, జి వెంకటేష్, బలరాం, తిరుమల్, కృష్ణ, ధరూరు కృష్ణ, రాఘవ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలం గుర్తించి ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు ముకుందరావు వెంకట్రావు వెంకటేష్ గౌడ్ నాగరాజు కే వెంకటేష్ జి వెంకటేష్ బలరాం తిరుమల్ కృష్ణ ధరూరు కృష్ణ రాఘవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ గుట్టమీద "భోగ్ బండార్"



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీ సంత్ సేవాలాల్ గుట్టమీద సోమవారం శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీరామ్ రావ్ బాపు మహారాజ్ 90వ, జయంతిని పురస్కరించుకొని రాంచందర్ నాయక్ ఆధ్వర్యంలో "భోగ్ బండార్" పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,లింభ్యా నాయక్,లక్ష్మణ్,శ్రీను,దశరథ్,హీరు,నరేందర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత ఎ ఐ..

**- డి ఈ ఈ టి నీ సద్వినియోగం చేసుకోవాలి....**

**- నైపుణ్యాలను బట్టి నిరుద్యోగ యువతకు ఐదేళ్లలో పదివేల ఉద్యోగాలు కల్పిస్తాం... - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్– తెలంగాణ ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డి ఈ ఈ టి ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్ తో కలిసి డిట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చదువుకున్న యువత తమ చదువు, నైపుణ్యానికి సంబంధించిన ఉద్యోగం ఎక్కడ దొరుకుతుందో తెలియక నిరుద్యోగులుగా మిగిలిపోతుంటారని, అదే సమయంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతులు ఎక్కడున్నారో వెతికి పట్టుకోవడంలో వారికి ఇబ్బందులు ఉంటాయన్నారు. అందువల్లనే ఈ సమస్యను తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగికి, పారిశ్రామిక వేత్తలకు మధ్య వారధిగా ఎ.ఐ. సాంకేతికతతో డి ఈ ఈ టి ను రూపొందించడం జరిగిందన్నారు.నిరుద్యోగ యువత అందరూ డి ఈ ఈ టి లో లాగిన్ అయి గుర్తింపు కార్డు పొందాలని తద్వారా రానున్న 5 సంవత్సరాల్లో వనపర్తి జిల్లాలోని 10 వేల మందికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ద్వారా, రాష్ట్రంలోని యువతకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి ఉపాదిని పెంపొందించడం ద్వారా వారిని శక్తివంతం చేయడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్– తెలంగాణ( డి ఈ ఈ టి)ను తీసుకువచ్చిందన్నారు. ఈ వినూత్న %ూ×%– ఆధారిత ఆన్లైన్ ప్లాట్ఫారమ్ ఉద్యోగార్థులకు మరియు యజమానులకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తుంది. యువత యొక్క ప్రత్యేక నైపుణ్యాలకు అనుగుణంగా జాబ్ మ్యాచింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. డి ఈ ఈ టి రెజ్యూమ్ ల తయారీలో ఉద్యోగార్థులకు మార్గనిర్దేశం చేస్తుంది. డి ఈ ఈ టి ఉద్యోగార్థుల విద్యా ప్రయాణాల ఆధారంగా ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్లను అందిస్తుంది. అదనంగా, ఇది అందుబాటులో ఉన్న ఇంటర్న్ షిప్లు మరియు అప్రెంటిస్షిప్ అవకాశాలను హైలైట్ చేస్తుంది. యువకులు వారి రంగాలలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం సులభం చేస్తుంది. డి ఈ ఈ టి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది మరియు జాబ్ మేళాలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణలో ఒక శక్తివంతమైన ఉద్యోగ మార్కెట్ ను సృష్టిస్తుంది. యువత నైపుణ్యాలను పెంపొందించుకొనుట డి ఈ ఈ టి ఉద్యోగ అవకాశాలతో వ్యక్తులను కనెక్ట్ చేయడమే కాకుండా నైపుణ్య అభివృద్ధికి విలువైన వనరులను కూడా అందిస్తుంది.






నైపుణ్య అంతరాలను ట్రాక్ చేయడంలో ప్లాట్ఫారమ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది నైపుణ్య శిక్షణా కోర్సుల సమగ్ర వివరాలను అందించడానికి ఉద్యోగార్థులకు సహాయపడుతుంది మరియు పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా వారి సామర్థ్యాలను అప్గ్రేడ్ చేయడానికి వినియోగదారులకు సహాయపడుతుంది. డి ఈ ఈ టి ప్లాట్ఫారమ్ వెబ్సైట్, ఆండ్రాయిడ్ మరియు ఐ ఓ ఎస్ అప్లికేషన్ల ద్వారా యాక్సెస్ చేయవచ్చు. ఎన్రోల్మెంట్, జాబ్ పోస్టింగ్లు, జాబ్ అలర్టు, హెచ్ ఆర్ లతో చాట్ చేయడం మరియు ఇంటర్వ్యూలు వంటి ఇతర ఫీచర్లతో సహా ప్రక్రియ అంతటా ఉద్యోగ అన్వేషకులకు మరియు యజమానులకు ప్లాట్ఫారమ్ వలె సహాయం చేస్తుంది.డి ఈ ఈ టి ద్వారా, తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన, ఉపాధి కల్పించగల మరియు డైనమిక్ వర్క్ ఫోర్సును ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది డి ఈ ఈ టి ని సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన అధికారులను అంటే పరిశ్రమల శాఖ, సాంకేతిక విద్యాశాఖ, కళాశాల విద్యాశాఖ, ఉపాధి %డ%శిక్షణ విభాగం, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్సహకారంతో డీ ఈ ఈ టి వింగ్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన పత్తి పండించిన పంట ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా కొనుగోలు చేయాలి

**- జిల్లా ఇన్చార్జి డికె. స్నిగ్ధా రెడ్డి**

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌక్ పాత బస్టాండ్ దగ్గర రైతుల ద్వారా విత్తన వ్యాపారం చేసి కోట్లు గడించిన విత్తన కంపెనీలు ఇప్పుడు అదే రైతులను మోసం చేస్తూన్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి డికె. స్నిగ్ధా రెడ్డి హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం పండించిన పంటకు షెడ్యూల్ ప్రకారం చెల్లింపులు చెల్లించాలని అన్నారు. గత సంవత్సరం నిర్ణయించిన ధర ప్రకారం చెల్లింపులు చెల్లించాలి. ఈ సంవత్సరం పండించిన పంట ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని అన్నారు. కంపెనీలు మరియు ప్రభుత్వం ఉమ్మడి బాధ్యతతో అగ్రి క్లినిక్స్ ఏర్పాటు చేసి అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్స్ మండలాల ల్లోఏర్పాటు చేయాలని అన్నారు. విత్తన కంపెనీలకు రైతులకు మధ్య దళారులుగా ఉన్న ఆర్గనైజర్లు రైతులకు రుణాలు ఇచ్చి బలవంతపు వసూలు పాల్పడుతూ లాక్కుంటున్నారు. పత్తి విత్తన రైతుల కుటుంబాలకు కూలీలకు ప్రతి సంవత్సరం ఉచిత వైద్యం అందించాలి. విత్తన పత్తి రైతు కుటుంబాలకు కూలీలకు పత్తి ఉత్పత్తిలో రసాయన వల్ల ఏర్పడుతున్న త్రీవ అనారోగ్యం వల్ల రైతుల జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. రైతులను పంటలు వేసుకోండని ప్రోత్సహించిన విత్తన కంపెనీలు ఆర్గనైజర్ల మాటలు నమ్మి రైతు పెట్టుబడిని అప్పుగా తెచ్చుకుని పంట వేస్తే ఈరోజు అదే కంపెనీలు ఎకరాకు ఒక క్వింటా, రెండు క్వింటాలని మాత్రమే తీసుకుంటామని చెప్పి రైతులను ఇబ్బంది పెట్టే విధంగా చేస్తున్న కంపెనీలపై రైతుల తరుపున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం విత్తన పత్తి నాణ్యత పరీక్ష కేంద్రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని. అన్నారు. పత్తి రైతులకు పంటకు ప్రత్యేక పంటల బీమా పథకం వర్తింపజేసి రైతుల నష్టాల బారిన పడకుండా చూడాలని అన్నారు. విత్తన కంపెనీలు సి ఎస్ ఆర్ నిధులను ఈ ప్రాంత రైతుల సంక్షేమం కోసం వినియోగించాలని అన్నారు. గత సంవత్సరం నుండి పండించిన పంటకు షెడ్యూల్ సమయం ప్రకారం అగ్రిమెంట్ ధరకు చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రతి విత్తన రైతులకు బ్యాంకు రుణాలు అందకపోవడం వల్ల దళారుల చేతులలో అధిక వడ్డీకి





రుణాలు తీసుకొని మోసపోతున్నారు. అనంతరం. పత్తి విత్తన రైతులకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున రైతులతో జిల్లా కలెక్టర్ బీఎం. సంతోష్ కి వినతి పత్రం అందజేసిన జిల్లా బిజెపి ఇంచార్జి డికె. స్నిగ్ధా రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బండల వెంకటరాములు, అక్కల రమాదేవి, బలిగేర శివారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,బిజెపి నాయకులు మిర్జాపురం, రామచంద్రారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, దరూర్ కిష్టన్న,దేవా దాస్, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు.

## ఆలయ నిర్మాణానికి 1. లక్ష విరాళం..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ నిర్మాణానికి కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి రూ. 1 లక్ష నగదును విరాళం గా అందజేశారు. గ్రామస్థుల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి తన వంతుగా సహకారం అందజేస్తున్నట్లు ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు. ఐక్యతతో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాములు. అల్లాజీ. శ్రీను. జంగయ్య. తదితరులు ఉన్నారు.

## గిరిజన బాలికల వసతి గృహ వార్డెన్ గా జాన్సన్ బాబు. .



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహ అధికారిగా జాన్సన్ బాబు. సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కల్వకుర్తి గిరిజన బాలికల వసతి గృహధికారి కృష్ణవేణి వసతి గృహ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. జిల్లా అధికారులు జాన్సన్ బాబును రెగ్యులర్ వార్డెన్ గా నియమిస్తూ ఉత్తరుడు జారీ చేయగా సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

## హిందూ, ముస్లింల ఐక్యతే మొహర్రం



**కోడేరు, మేజర్ న్యూస్ :** హిందూ ముస్లింల ఐక్యతే మొహర్రం అని మండల పరిధిలోని ఎత్తం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పాషా ఒక ప్రకటనలో అన్నారు. భక్తిశ్రద్ధలతో మండలంలో మొహరం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్యాగానికి ప్రతీక మొహర్రం. మహమ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి ప్రతీక మొహర్రం. ధర్మ పరిరక్షణ, మానవసేవ, త్యాగం వంటి మహత్తర సందేశాన్ని మొహర్రం గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. మొహర్రం స్ఫూర్తిగా మనమంతా మానవతావాదానికి పునరంకితమవుదామని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని, అన్ని శాఖల్లో ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆర్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన మాదిగహక్కులే మానవహక్కులుగా అవతరించిన ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాల ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ -1, గ్రూప్ -2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు శ్రీరామ్ మాదిగ, కో - ఇంచార్జి బైరపోగు శివకుమార్ మాదిగ, ఉద్యోగస్తులు కావలి కృష్ణయ్య, పోలే బాలయ్య, బాలరాజు, జిల్లా నాయకులు మారేపల్లి రాంచందర్, మాజీ కౌన్సిలర్ శరత్ చంద్ర, అడ్వకేట్ చక్రవర్తి,సిరసన ఆంజనేయులు,కొమ్ము కొండయ్య,నాగరాజు పాల్గొన్నారు.



**పెద్దకొత్తపల్లి, ( మేజర్ న్యూస్):** మండల పరిధిలో గల మారేడు మాన్ దీన్నే గ్రామంలో కుటుంబాన్ని ఆదుకున్న జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్. వివరాల్లోకి వెళితే మారేడు మాన్ దీన్నే గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనే మహిళను కొత్తకోట మండలం మీరాశి పల్లి గ్రామానికి చెందిన మాయని రాముడు అనే వ్యక్తికి ఇచ్చి పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. వీరు వడ్డెర వృత్తిని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఈశ్వరమ్మ అనే మహిళ తన తల్లిదండ్రులను చూడటానికి అని మారేడు దీన్నే గ్రామానికి భర్త మరియు పిల్లలను తీసుకొని రావడం జరిగింది. అటు పిమ్మట భార్యాభర్తలు ఇక్కడే ఇదే గ్రామంలో పని చేసుకుంటూ నెల రోజులుగా జీవనం గడుపుతున్నారు. ఇంతలో భర్త బాగా తాగిన మైకంలో భార్యను వంట చేయమని చెప్పగా తాను సర్ది చెబుతూ సాయంత్రం చేస్తానని చెప్పగా క్షణికావేశంలో భర్త ఉరివేసుకొని మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గౌరవ జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయా యాదవ్ దగ్గరికి తీసుకువెళ్లగా కుటుంబ పరిస్థితిని గ్రహించి ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ, ఎవ్వరు కూడా ఇటువంటి క్షణికావేశపు తప్పులను చేయరాదని, కుటుంబం అన్నప్పుడు ఆర్థిక పరిస్థితులు సహకరించినప్పుడు ఆటుపోట్లు సహజమని ఇంత చిన్న విషయాలకు ప్రాణాలు తీసుకోవద్దని ఏమైనా ఉంటే భార్యాభర్తలు కష్టసుఖాలలో కలిసి నడుస్తూ కుటుంబాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచిస్తూ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎవరు కూడా ఇటువంటి అగైత్యాలకు పాల్పడరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రావు గారు, ఎంపీటీసీ మంగమ్మ అమృనాయక్ గారు, సింగల్ విండో డైరెక్టర్లు బాలు నాయక్ గారు, చటమోని బాలయ్య గారు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కర్షకులకు అండగా నిలబడే పార్టీ కమ్యూనిస్టు




**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నీ , నెల్లికొండి గ్రామం లో సోమవారం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సిపిఐ 6వ మహాసభ జరిగింది. నెల్లికొండి గ్రామసభ కి నియోజకవర్గ సిపిఐ పార్టీ బాలకిషన్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఆయన ఆరవ మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ గడిచిన 100 సంవత్సరాల నుండి దున్నేవాడిదే భూమి అంటూ అలనాటి నైజాం పాలకుల వ్యతిరేక పోరాట ఫలిత సాయుధ రైతాంగ పోరాట ఫలిత త్యాగ మూర్తుల మరియు కష్టజీవుల శ్రమజీవుల ఆశ జ్యోతి ఈ ఎర్రజెండా అంటూ కొనియాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవ భావాలు ప్రతి ఒక్క కష్టజీవి చిరు నవ్వులో వికసించే పువ్వు లాంటి చిన్నారి చిరునవ్వు లా ఎప్పుడు ఎర్రజెండా రెపరెప లాట రాజకీయ కుతంత్రాల మోసపూరిత రాజకీయ లబ్ధిదారుల కోసం ఆయా పార్టీలు పనిచేస్తూ ఉంటాయి.. కానీ ఎర్రజెండా ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని చెప్పడానికి చాలా గర్వంగా ఉందని ప్రతి ఒక్క కమ్యూనిస్టు 1000 మంది తో సమానమని ఆయన అనడం జరిగింది. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రమజీవుల కష్టఫలం వారి వేతనం పని గంటలు కమ్యూనిస్టు పార్టీ ఎలా వారికి అండగా నిల్చోనుండి వారికి ఎల్లవేళలా అండగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ఆయన సహివరంగా వివరించారు. దేవరకద్ర నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిలో తాను ఎప్పుడు ముందుండి తన వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటూ పార్టీని అలాగే ప్రజా సంఘాలను అభివృద్ధిలో ముందు ఉంచడానికి తాను అహర్నిశలు కష్టపడతానని చెప్పడం జరిగింది. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి ఆరవ మహాసభ ను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు కర్షకులకు అండగా నిలబడే కమ్యూనిస్టు పార్టీ లో ప్రతి ఒక్కరూ లీనమై పార్టీని మునుముందుకు తీసుకు వెళ్లడానికి ఆహరిశలు శ్రమిస్తామని కలిసికట్టుగా పనిచేసి పార్టీ ని బలోపితం చేసే దిశగా మేము అందరం కలిసి పని చేస్తామని చెప్పడం జరిగింది. ఆరో మహాసభకు గండీడ్ మండలం కో కన్వీనర్ జి సుందర్ రాజ్ , సీసీ కుంట మండల కార్యదర్శి అమర జ్యోతి పార్టీ , ప్రజా సంఘ నాయకులు , శ్రేణులు కలిసి మహాసభను జయప్రదం చేశారు.

## దేశవ్యాప్త సమ్మెతో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి కార్మికుల హక్కులు సాధించుకోవాలి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** కార్మిక చట్టాలలో మార్పులు తెస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలంటే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం జీపు జాతను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు గుదిబండగా మారుతాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటువంటి ఈ నాలుగు లేబర్ కోడ్లు వలన యూనియన్లు పెట్టుకునే అవకాశాన్ని కోల్పోతారనీ పేర్కొన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ కోతలు విధిస్తారనీ అదేవిధంగా స్త్రీలకు ఇప్పుడు నైట్ షిఫ్ట్ లేవు ,ఈ కోడ్స్ అమలు అయితే స్త్రీలు కూడా నైట్ షిఫ్ట్ లు చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని విధానం ఎత్తేసి 10 గంటలు 12 గంటలు పనిచేయాలని కార్మికుల మీద రుద్దడానికి మంత్రివర్గ తీర్మానం ఆమోదం చేసి జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. ఇలాంటి జి ఓ ల వలన కార్మికులు భార్య బిడ్డలని చూసుకోలేక కంపెనీలకే పరిమితం అయిపోతారనీ కార్మికులు మనుషులు కారా అనిప్రశించాడు. ఒక కార్మికుడు ఉదయం 5 గంటలకు ఇంటి నుంచి బయలుదేరితే సాయంత్రం ఏడు గంటలకు ఇంటికి వస్తాడు పిల్లాపాపలను చూసుకునే టైం ఎక్కడ ఉంటుంది పిల్లలను తండ్రి గుర్తు ఎరగాడు తండ్రి పిల్లలను గుర్తురాడం అందుకే ఈ చట్టాలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు . ఈ నెల తొమ్మిదవ తేదీ చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను కార్మికులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిపు జాత జడ్చర్ల, గంగాపూర్, మాచారం ,(పోలేపల్లి) %ాజ్జు% ప్రాంతాలలో ప్రచారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దీప్లా నాయక్, జగన్, మున్సిపల్ కార్మికులు కృష్ణ ,మహేష్,విద్యాసాగర్ ,కిరణ్ ,నర్సింలు ,అలివేల, యాదమ్మ, ఆశ వర్కర్స్ సావిత్రి సుగుణ దమయంతి జయమ్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలని రిలే నిరహార దీక్షలు




**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** మండలంలోని పోలేపల్లి గ్రామంలో పంచాయతీ నిధులలో జరిగిన అవినీతి సొమ్మును రికావరి చేసి దోషుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సామాజిక వేత్త రఘునదన్ చారి సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం పోలేపల్లి గ్రామ పంచాయతీ నిధులలో అవకతవకలు జరిగాయి అంటూ పిర్యాదు చేయగా అధికారులు వచ్చి విచారణ చేపట్టారని పేర్కొన్నారు. దాదాపు కోటి డెబ్బయి మూడు లక్షల రూపాయల అవినీతి జరిగిందని నివేదికలు ఇచ్చిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తమ గ్రామ పంచాయతీ నిధులను తిరిగి జమచేయించి అవినీతికి పాల్పడిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే : పోలేపల్లి గ్రామ పంచాయతీ నిధుల గోల్ మాల్ వ్యవహారం పై గ్రామస్థులు చేపట్టిన రిలే దీక్షల గురించి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఈ విషయం పై స్పందించారు. జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి గ్రామ అవినీతి పై అప్పట్లో డీపీ ఎల్ ఓ విచారణ చేసి రిపోర్ట్ తయారు చేసిన ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ ఆయన ప్రశ్నించారు. అవినీతి పరుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సుధాకరరెడ్డి, బాలయ్య, నాగోజీ,రాములు గౌడ్,రవీందర్ గౌడ్,నక్క రాఘవేందర్, చెన్నయ్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య , రజక సంఘం రాష్ట్ర నాయకులు నడిమింటి శీనన్న, బీసీ జాగృతి సేన వ్యవసాయ ఉపాధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, సిఐటియు సత్తయ్య ,సిపిఎం దీప్లా నాయక్, జగన్ ,ఎమ్మార్పీఎస్ భీమ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 282 ను రద్దు చేయాలి - కార్మిక సంఘాల నిరసన



**పాలమూరు మేజర్ న్యూస్:** ఎనిమిది గంటల పనికి బదులు 10 గంటలకు పనివేళలా సమయం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ దొడ్డిదారిన తెచ్చిన జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని వామపక్ష కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఎఐటియూసి, టి యూ సిఐ, టిఎన్టియుసి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురు గా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్, కురుమూర్తి,టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.వెంకటేష్,టిఎన్టియుసి జిల్లా నాయకులు ధన్వాడ రాములు మాట్లాడారు. బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు,నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె ఆందోళనలో కాంగ్రెస్ మద్దతు ఇస్తూనే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దొడ్డి దారిన కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. చీకటి ఒప్పందాలతో కార్మిక వర్గం శ్రమ దోపిడికి పని భారానికి గురిచేస్తే సహించబోమన్నారు.ఎనిమిది గంటల పని వేళల నుండి 10 గంటల పని వేళల సమయానికి పెంచుతూ తీసుకొచ్చిన జీవో 282 వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని దినాలకై చికాగో నగరంలో జరిగిన కార్మిక వర్గ విరోచిత పోరాట రక్తార్పణంతో ఎనిమిది గంటల పని దినం సాధించుకున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు,ఏఐటీయూసీ, సిఐటియు, టియుసిఐ, టిఎన్టియుసి నేతలు,శ్రేణులు, గోపాల్ నాయక్, మొగులన్న, చంద్రకాంత్, రాజు కుమార్, రంగయ్య కామేశ్వర్, బుచ్చన్న, దేవానంద్,బాలు, యాదయ్య,సాయి ప్రకాష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాము పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ



**కోస్గి మేజర్ న్యూస్ (రూరల్ ):** మండలంలోని ముశ్రిఫా గ్రామానికి మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజురైన ముస్లిం మహిళలకు ముశ్రిఫా మైనార్టీ నాయకుడు హబీబ్ ఆద్వర్యంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోస్గి పి యస్ సి ఎస్ చైర్మన్ తుమ్ భీమ్ రెడ్డి కోస్గి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్ రెడ్డి మహిపాల్ రెడ్డి సాయన్న గౌడ్ ముశ్రిఫా మైనారిటీ నాయకులు ముస్తఫా అఫ్రోజ్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భీంపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాదిగ దండోరా సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు జెండా జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్యామ్ వెంకటన్న మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన దండోరా ఉద్యమం 30 ఏళ్లు దాటినా ఈ గ్రామం నేటికీ చైతన్యం లేక అన్ని రకాలుగా వెనుకబాటుతనానికి గురైందని ఉద్యమాలకు ఊపిరి పోసిన ధరూర్ మండలం ఆటపాటలకు కళాకారులకు పుట్టినిల్లు అని అలాంటి మండలంలోనే భీంపురం గ్రామ మాదిగ జాతి చైతన్యం లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అట్టడుగు వర్గాల జాతులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకొని దండోరా జండా కట్ట ఏర్పాటు చేసుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు. ఇకనుంచి మందకృష్ణ మాదిగ పోరాట బాటలో మీ గ్రామం నుంచి పోరాట స్ఫూర్తిని అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు చింతరేవుల ఆంజనేయులు,మాదిగ కళామండలి జిల్లా అధ్యక్షులు నీలహళ్లి చరణ్ మాదిగ,భీంపురం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎం. వెంకటన్న, ఉపాధ్యక్షులు కోతి రామన్న, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి మునెప్ప, సభ్యులు కల్లు భీమన్న, బోరింగ్ భీమన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(యం ఎల్)ప్రజాపంథా పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి కే.గణేష్ రాజీనామా



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** మా నాన్న భుస్వామ్య పెట్టుబడిదారి వ్యవస్థ నుండి ప్రజాలు ఎదురకొంటున్న సమస్యలపై లేదా అంటరాని తనానికి లేదా బీడీ కార్మికులు ఎదురకొంటున్న సమస్యలకు వ్యతిరేకంగా గత 40 సంవత్సరాల నుండి సిపిఐ(యం ఎల్)ప్రజాపంథా పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా పని చేస్తూన్న క్రమంలో నేను కూడా మా నాన్న అడుగుజాడల్లో ప్రయాణించాలని అనిపించి ప్రజాల కోసం పూర్తి కాలం కార్యకర్తగా పని చేయాలనీ 2012 సంవత్సరంలో ప్రకటించడం జరిగింది. 2012 నుండి 2024 వరకు నేను పిడిఎస్ యు జిల్లా కార్యవర్గ సభ్యులుగా,2014లో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారిగాలి పని చేయడం జరిగింది. మా నాన్నగారు ఇద్దరం కలసి సిపిఐ (యం ఎల్)న్యూ డెమోక్రసీ అనే ఒకే కమ్యూనిస్టు పార్టీలో తండ్రి కొడుకులం పూర్తి కాలం కార్యకర్తలుగా పని చేస్తూ 2009లో ప్రారంబమైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మేము తండ్రి కొడుకులం ఇద్దరం కలసి చాలా చురుకుగా పాల్గొటు అనేక పోలీసు కేసులను ఎదుర్కొని నిలబడటం జరిగింది. అప్పటి నుండి 2024 వరకు ఒకే కమ్యూనిస్టు పార్టీలో మా నాన్న, నేను కలసి పని చేయడం మూలంగా మా కుటుంబం కమ్యూనిస్టు పా ర్టీ కుటుంబంగా ప్రజాలలో మంచి గుర్తింపును పొందడం జరిగింది. చిన్న చింతకుంట మండల పరిధిలోని నెల్లికోండి గ్రామానికి చెందిన కే.గణేష్ అను నేను దాదాపుగా 15సంవత్సరాల పాటు పార్టీ మండల కమిటీ సభ్యుడిగా, జూన్ 15న దేవరకద్ర మండల కేంద్రంలో నిర్వహించిన టి యు సి ఐ జిల్లా మహాసభలో టి యు సి ఐ అనే కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా పని చేస్తూన్న క్రమంలో కొన్ని అనివార్య కారణాలవలన ప్రధాన భాద్యతల నుండి రిలీవు ఆవుతూ పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి రాజీనామా చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక



**కోడేరు, మెజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక సందర్భంగా సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిన తర్వాత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు మందకృష్ణ మాదిగ చేసిన ప్రజా ఉద్యమాలను , వాటి ఫలితాలను వారు కొనియాడారు.

## ఘనంగా 31 ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ




**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ నాయకుడు డి.వై.రామన్న జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగకి జన్మదిన వేడుకలా సందర్భంలో కేక్ కట్ చేసి స్వీట్ తో ఘనంగా చేయడం జరిగింది ఈ సందర్భంగా డి.వై. రామన్న మాట్లాడుతూ 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణన్న ఎన్నో ఉద్యమాలు గ్రామ గ్రామాల నుంచి మండలాలనుంచి ఉద్యమాలు ప్రారంభించి ఎమ్మార్పీఎస్ ప్రభుత్వాలపైన ఉద్యమాలు చేస్తూ గుండె జబ్బుల కోసం వికలాంగుల కోసం పేద ప్రజల పించన్ల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఏ కులమతాలు లేకుండా సుదీర్ఘమైన పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ అన్నకి ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా గత 30 సంవత్సరాలు సుదీర్ఘమైన పోరాటం చేసి ఏ బి సి డి వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిఅన్నకి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన పిలుపుకు మనం లోబడి ఆయన చేపట్టిన ప్రతి ఉద్యమాలకు తన వెంట నడవాలని చెప్పడం జరిగింది మందకృష్ణఅన్న వెంట నడవాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో దండోరా ఆంజనేయులు, డి.వై.సత్యన్నా ,శీను ,పెద్దన్న పాంటన్న, తిక్కన్న, దేవదాసు,కర్రెన్నా ,ఆనందు, నరసింహులు ,గోవిందు, నాగన్న ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మదనాపురం మండల బిజెపి నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ స్టేట్ ఆఫీసులో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మదనాపురం మండల బిజెపినాయకులు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, వనపర్తి జిల్లా యువమోర్చా నాయకులు బిట్లీ రాజశేఖర్ యాదవ్,నపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, మండల నాయకులు ,దాబా శ్రీనివాస్ రెడ్డి , అగ్రహారం కృష్ణ యాదవ్ , శివ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీ ఎన్నిక

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలం బిజెపి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షురాలు మంగ లావణ్య తెలిపారు. మండల కమిటీ ఎంపిక లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా నాయకులు సోమశేఖర్, కలాల్ గౌడ్ లు హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. బిజెపి మండల కమిటీ ఉపాధ్యక్షులుగా వగ్గు వెంకటేష్, భీమ్ సేన్, ధర్మపురం శీను, భరత్ సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్, మల్లారెడ్డి, కార్యదర్శులుగా పశుల సురేందర్, శీను నాయక్, బండి మన్యపు రెడ్డి, కోశాధికారిగా సంబారి సత్యనారాయణ, సోషల్ మీడియా ఇన్చార్జి కొంగరి కృష్ణమూర్తి తో పాటు 46 కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి. ఎస్ఎఫ్ఐ డిమాండ్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు ఫీజు ప్రియా మెంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి జమాలుద్దీన్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ రానందున కాలేజీ మేనేజ్మెంట్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని డబ్బులు కట్టి తీసుకెళ్లాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు, డబ్బులు కట్టలేక పేద విద్యార్థులు పైచదువులకు వెళ్ళటానికి నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇమ్రాన్, అశోక్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షులు డి.శేఖర్ నాయుడు ఆధ్వరంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చని,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ గ్రామంలో కూడా అభివృద్ధి చేయడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. మల్దకల్ మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర ఈనెల 11న టిఆర్ఎస్ పార్టీ సన్నాహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు హాజరై ఈ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు డి.శేఖర్ నాయుడు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో అర్హు లైన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు బిసి సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీ ల్ ఒక ప్రకటనలో తెలిపా రు.ఎంబీసీ నిరుద్యోగ యువ తకు టీజీఎబీసీడీసీ ఆధ్వర్యంలో స్కిల్ కమ్యూని కేషన్, సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, కమ్యూ నికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూలు, మెంట ల్ వెల్నెస్ ట్రైనింగ్లో నాలుగు రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 21 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఏదైనా డిగ్రీ చదివినవారు అర్హులని తెలిపారు. ఈ నెల 12 వరకు టీజీఓబీ ఎంఎం ఎస్.సీజీజీ.గౌట్. ఇన్ వెబ్సై ట్లో దరఖాస్తులు చేసి, దరఖా స్తు పత్రాలు ఇతర ధ్రువీకరణ పత్రాలు ఈ నెల 14 వరకు జిల్లా బీసీ సంక్షేమ కార్యాల యంలో అందజేయా లని తెలిపారు.

## బిజెపి అధ్యక్షున్ని కలిసిన దివాకర్ గౌడ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నూతన రథసారథిగా బాధ్యతలు స్వీకరించిన రామచందర్ రావు ను హైదరాబాదులోని ఆయ నివాసంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర బిజెపి యువ నాయకులు బొల్లం దివాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంటుందని సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు దివాకర్ గౌడ్ తెలిపారు.

## రైతులకు 2 లక్షల పంట రుణమాఫి చేయాలని - కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పంట రుణ మాఫీ కాని రైతులకు వెంటనే రుణ మాఫీ చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ డిమాండ్ చేశారు . సోమవారం రోజు దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి,ఉద్మలగిద్ద గ్రామాలకు చెందిన పంట రుణమాఫి కాని రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని హామీనిచ్చిందన్నారు,తీర అధికారంలోకి వచ్చాకా కొర్రీలు పెట్టి రుణ మాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు.నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఇంకా 28వేల మంది రైతులకు రుణమాఫి చేయలేదన్నారు.దీంతో రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు ,ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ప్రతికుటుంబానికి రుణ మాఫీ చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడ్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిపియం నాయకులు శివకుమార్, రైతులు దామోదర్,వెంకటప్ప,రంగప్ప,మాణిక్యప్ప గౌడ్, మైబు, శ్రీను,వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి - ఎస్ ఎఫ్ ఐ డిమాండ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్నగర్ పట్టణంలో తెలంగాణ చౌరస్తా లో 500 మంది విద్యార్థులతో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి ఫీజు రీయంబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్స్ ను ప్రభుత్వం విడుదల చేయడం లేదని. రాష్ట్రంలో 8,158 వేల కోట్లు బకాయిలు ఉన్నాయనీ గత ప్రభుత్వం బకాయిలు విడుదల చేయలేదు. 18 నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బకాయిలు విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఫీజులు విడుదల చేయక పోవడం వల్ల సర్టిఫికేట్స్ ఇవ్వకుండా విద్యార్థులు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.సర్టిఫికేట్స్ ఇవ్వకపోవడంతో పై చదువులకు విద్యార్థులు వెళ్ళడం లేదు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, నందు, జిల్లా కమిటీ సభ్యులు హేమలత, జ్ఞాపిక నాయకులు శివ, అజయ్ ప్రశాంత్ .నవ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి - ఏఎస్ఐ జనార్ధన్




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** విద్యార్థులు సమాజంలో సంభవించే వివిధ సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా సురక్ష పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ జనార్ధన్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని, విద్యార్థులు సైబర్‌నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని,రోడ్డు ప్రమాదాల జరగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండాలని,గ్రామాలలో,సమ-సమాజంలో కుల, మత, వివక్షలు చూపరాదని, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు చట్ట రీత్యానేరమని, వాహనదారుడు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది, సురక్ష పోలీసు కళాజాత బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటు.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. సోమవారం బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాచూరు గ్రామంలో చెన్నయ్య అధ్యక్షతన సమావేశం జరిపి విశ్వ మానవ సంక్షేమ సంఘం వారిచే ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు, విశ్వ మానవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్రావు, బాలోత్సవ కమిటి రాష్ట్ర కార్యదర్శి సోమయ్య ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ నిద్యార్థులు చదువుతో పాటు మానవీయ విలువలు పెంపొందించు కోవాలని అన్నారు. కల్చరల్ ప్రోగ్రామ్స 'క్విజ్ కథలు 'డ్రాయింగ్ అన్నీ నేర్చుకుని ప్రైవేటుకు దీటుగా ఎదగాలని తల్లితండ్రులు కష్టపడి చదివిస్తున్నారు. బాగా చదువుకుని ప్రయోజకులై కుటుంబానికి దేశానికి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వయసు పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు, బాల ఉత్సవ కమిటీ కల్వకుర్తి కమిటీ వెంకటయ్య, సభ్యులు పాండు, టూటర్ జి. కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉంది

**- రూ 13.50 లక్షలతో సైన్స్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే**



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని బుద్ధారం గండి దగ్గర ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 13 లక్షల 50 వేల రూపాయల తో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీఠం వేసిందని పేర్కొన్నారు మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిందని గుర్తు చేశారు అంతేకాక విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేసిందన్నారు ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చని ఉన్నత చదువుపై దృష్టి సారించి కన్న తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు అంతకుముందుకు పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా బుద్ధారం గండి ఆంజనేయ స్వామిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ రామచంద్రం డి ఈ వెంకట్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆరోగ్యం సింగల్ విండో అధ్యక్షుడు మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ గండి ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ పెంటారావు శ్రీనివాసచారి విద్యార్థులు ఉన్నారు.

## అందరి సహకారంతో పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

**- సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే,**



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో 22 లక్షల రూపాయలతో అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలో 38 లక్షల రూపాయలతో ప్రాథమిక సహకార సంఘం గోపాల్ పేట్ నిధుల నుంచి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సను సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించాడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో మన పల్లెలను మనమే అభివృద్ధి చేసుకుందామనీ, ఈ క్రమంలోనే నాగపూర్, రేవల్లి మండల కేంద్రాల్లో నిర్మించిన నూతన దుకాణ సముదాయాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు అనంతరం మండల ప్రజలతో కాసేపు ముచ్చటించి వారి నుండి కొన్ని విన్నపలు తీస్తోకున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్, మండల తహసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో నరసింహ, ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలా రెడ్డి, రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, సురేష్ గౌడ్, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట....

**- పేద విద్యార్థులకు మెరుగైన విద్య. పౌష్టికాహారం అందించేందుకే 40 శాతం డైట్ చార్జీలు పెంచాం...**
**- విద్యలో రాణించి తల్లిదండ్రులకు వనపర్తి నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు సోమవారం గోపాల్పేట మండలం బుద్ధారం గండి వద్దగల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పంపిణీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు%ఎ%ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చునని ఉన్నత చదువుపై దృష్టి సారించి కన్న తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో %ు+జుఔ×ణజ% ఈ రామచంద్రం, డీ ఈ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన భూమిని కబ్జా చేసుకున్నారు

**- తాసిల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**



**ధరూర్ మేదర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన సామాజిక వర్గానికి చెందిన దళితులమైన మేము తమరితో మనవి చేసుకోవడం ఏమనగా! ధరూరు శివారు సర్వే నెంబర్ 640/41 నందు దాదాపుగా 13 ఎకరాలకు పైగా భూమిని ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలకు కేటాయించింది. అయితే కొందరు అక్రమార్కులు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన భూమిని కబ్జా చేసుకున్నారు. ఈ భూమిని ప్రుభుత్వం ఇండ్ల స్థలాలకు కేటాయించింది. మీరు ఏలా కబ్జా చేసుకుంటారని అడిగితే వారు మా మీద తిరుగబడుతున్నారు. ఎవ్వరికైన ఫిర్యాదు చేసుకొండి భయపడేది లేదు అంటున్నారు. ఆర్థికంగా ఉన్నవారు, వారితో తగువు పెట్టుకొనే స్థితిలో లేము మేము. కాబట్టి తమకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, కబ్జాకీ గురి అయిన భూమినీ విడిపించి, ఇండ్ల స్థలాలు లేని నిరుపేద దళితులకు ఇట్టి భూమిని ఇండ్ల స్థలాలకు కేటాయించి పట్టాలు ఇవ్వగలరని ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గోవిందు, దేవదాసు, చిన్న, బాబు, నర్సింలు,రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట,
కౌకుంట్ల, రాజాపూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757